ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 10.12.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ తల్లి విగ్రహ్ రూపురేఖల మార్పును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చెపట్టారు.
2. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా అభివృద్ధి చేయాలని భారత రాష్ట్ర సమితి కేంద్రాన్ని కోరింది.
3. రాష్ట్రపతి శీతాకాల విడిది పర్యటన నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు.
4. స్మార్ట్ ఇన్నోవేషన్ హెకెతాన్ 7వ సంచిక ఫైనల్ రేపు హైదరాబాద్లో 2 విద్యాసంస్థల్లో జరుగుతుంది.

---------------------

**BRS –THALLI**

తెలంగాణ తల్లి విగ్రహ్ రూపురేఖల మార్పును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చెపట్టారు. కాగా అంతకు ముందు ఉన్న తెలంగాణ తల్లి రూపు రేఖలను మారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఈ నిరసనలు చేపట్టారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు పిలుపు మేరకు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో బీఆర్ఎస్ శ్రేణులు

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. బంజారా హిల్స్ లోని తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిరసన చేపట్టారు. సచివాలయంలో ప్రజల్లో స్ఫూర్తి నింపే తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాదని, కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారని కవిత విమర్శించారు. కొత్త విగ్రహం స్వరాష్ట్ర సాధన ఉద్యమన్ని, ప్రజల త్యాగాలను అవమానిస్తుందని ఆమె అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సహా సీనియర్ బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకాలు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో మాజీ మంత్రి జోగు రామన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు.

**PTC/HYD/ADB/NRML/MNCL**

----------------------

**KAZIPET**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా అభివృద్ధి చేయాలని భారత రాష్ట్ర సమితి కేంద్రాన్ని కోరింది.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ప్రభుత్వ విప్ దాస్యం వినయభాస్కర్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను ఈ రోజు కలుసుకుని ఈ మేరకు ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సమావేశం సందర్భంగా వినయ భాస్కర్ కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ వరంగల్ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్ష అని చెప్పారు. కాజీపేట

రైల్వే జంక్షన్ కు డివిజన్ హోదా కల్పించాలని, ప్లాట్ ఫాముల సంఖ్య పెంచాలని, అభివృద్ధికి మరింత బడ్జెట్ కేటాయించాలని రైల్వే మంత్రిని వారు కోరినట్లు తెలిపారు.

**PN**

---------------------

**CS**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణ పర్యటన సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్రపతి నిలయంలో శీతాకాలం విడిది కోసం రాష్ట్రపతి ఈ నెల 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకు బస చేస్తారు. రాష్ట్రపతి పర్యటన నిరాటంకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. ఈ పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని శాఖలను ఆదేశించారు. అటవీ శాఖ పాములు పట్టుకునే వారిని రంగంలోకి దించి ముందుగానే రాష్ట్రపతి నిలయం ఆవరణలో సర్పాలు లేకుండా చూడాలని చెప్పారు. పోలీస్ శాఖను విస్తృతంగా భద్రత ప్రణాళిక రూపొందించాలని, ట్రాఫిక్ ఏర్పాట్లు బందోబస్తు విషయంలో జాగ్రత్త వహించాలని కూడా శాంతి కుమారి ఆదేశించారు.

**PN**

---------------------------

**PREZ-DAY**

మానవ హక్కులు వ్యక్తిగత హానిని కాపాడే సమానమైన డిజిటల్ వాతారణం మెరుగు పరచాల్సిన ప్రాముఖ్యతను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్ఘాటించారు. ఈ

రోజు న్యూఢిల్లీలో జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్వహించిన మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. సైబర్ నేరాలు, వాతావరణ మార్పు మానవ హక్కులకు కొత్త ఆపదలని అన్నారు. డిజిటల్ యుగం పరివర్తన చెందుతుందని కానీ సైబర్ బులియింగ్, డీప్ ఫేక్, గోప్యత అంశాలు, అవాస్తవ సమాచారం వ్యాప్తి వంటి సమస్యలు వస్తున్నాయని అన్నారు. పేదరికం, ఆకలి దప్పుల నిర్మూలనకు విధానాలు అమలు చేయడం, యువతకు సమాన అవకాశాలు కల్పింపించడం వంటి చర్యల ద్వారా మన దేశం ప్రపంచంలోనే మార్గ దర్శకంగా నిలుస్తోందని రాష్ట్రపతి అన్నారు.

**NSD**

------------------------------

**NHRC-CONFERENCE**

నూతన మానసిక ఆరోగ్య మిషన్ త్వరలో అమలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని నీతి ఆయోగ్ లో సభ్యుడు డాక్టర్ వి కె పాల్ చెప్పారు. మానసిక స్వస్థత - తరగతి నుంచి కార్యాలయం వరకు ఒత్తిడిని ఎదుర్కోవడం' అనే అంశం పైన జరిగిన జాతీయ సదస్సును ఉద్దేశించి వి.కె పాల్ మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. న్యూఢిల్లీలోని మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ అంశాలపై వివిధ మంత్రిత్వ శాఖలతోనూ నీతి ఆయోగ్ లోనూ ఇతర భాగస్వాములతోనూ చర్చలు జరుపుతున్నామని ఆయన తెలియజేశారు.

**NSD**

-----------------------

**SICA**

కారాగారాల నిర్వహణకు చట్టపరమైన కొత్త ప్రణాళికలు, వ్యవస్థలను అమలు చేసేందుకు జైళ్ళ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలంగాణ కారాగారాలు కరెక్షనల్ సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఈరోజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ తో సహా ఏడు రాష్ట్రాలకు చెందిన జైళ్ల అధికారులతో ఈరోజు మాట్లాడిన సౌమ్య మిశ్రా, దేశవ్యాప్తంగా కారాగరాల్లో అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతుల గురించి చర్చించారు. 2023 కొత్త నేర చట్టాలు - జైళ్ళ సంబంధ వ్యవహారాల్లో అధికారులకు చైతన్యం కలిగించడంపై ఈరోజు హైదరాబాద్లోని రాష్ట్ర కరేక్షనల్ అడ్మి నిస్ట్రేషన్ సంస్థలో ఒక శిక్షణ కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. నాలుగు రోజుల ఈ శిక్షణ కార్యక్రమాన్ని బ్యూరో ఆఫ్ పోలీస్ రిసర్చ్ అండ్ డెవలప్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర జైళ్ల శాఖ నిర్వహిస్తోంది. కారాగారాల డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

PN

----------------------------------

**ASHA-KTR**

కోఠిలోని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం వెలుపల తమ ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనం కోసం నిన్న నిరసన ప్రదర్శన చేస్తున్న ఆశ వర్కర్లపై పోలీసు దౌర్జన్యాన్ని బీఆర్ఎస్ కార్యనిర్వాక అధ్యక్షుడు కె.తారక రామారావు ఖండించారు. పోలీసు సిబ్బంది ఆశా కార్యకర్తలపై దౌర్జన్యం ఉపయోగించడం అమానుషమని ఆయన అన్నారు. పోలీస్ దాడిలో గాయపడ్డ రహీం బి, సంతోషినితో సహా ఆశ కార్యకర్తలను ఈరోజు ఉస్మానియ ఆసుపత్రిలో

ఆయన పరామర్శించారు. వారి పోరాటం పట్ల సంఘీభావం ప్రకటించిన తారక రామారావు, శాసనసభ సమావేశాల్లో కూడా వారి తరఫున పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు కోవిడ్ మహమ్మరి సమయంలో ఎంతగానో కృషి చేశారని, సుదూర ప్రాంతాల్లో కూడా ఆరోగ్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషస్తున్నారని అన్నారు.

**PTC/HYD**

---------------------------

**TG HACKTHON**

హైదరాబాదులోని రెండు సంస్థల్లో స్మార్ట్ ఇన్నోవేషన్ హ్యాకథాన్ ఏడవ సంచిక ఫైనల్కు రంగం సిద్ధమైంది. ఐఐటి హైదరాబాద్లో సాఫ్ట్వేర్ స్మార్ట్ హ్యాకథాన్ జరుగుతుంది. హైదరాబాద్ ఐఐటి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి. వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో వరుసగా మూడో ఏడాది ఈ జాతీయ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా రేపు, ఎల్లుండి 51 కేంద్రాల్లో స్మార్ట్ ఇన్నోవేషన్ హ్యాకథాన్ జరగనుంది మొత్తం 57 బృందాలలో 380 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని పది రకాల సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను అక్కడికక్కడ కనుక్కుంటారు.

వర్ధమాన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.వి.ఆర్. రవీందర్ ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ..

**------------------బైట్---------------**

రేపు జరగబోయే హ్యాకథాన్ కు 30 బృందాలు, 200 మంది అభ్యర్థులు పాల్గొంటారని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ఒక గొప్ప కార్యక్రమని అన్నారు.

**MSL**

------------------------------------

**జనగామ జిల్లా**

విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఈరోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో విద్యాసంస్థల్లో విద్యార్థులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు.

**పీటీసీ, జనగామ**

------------------------

**రక్తదానం**

కామారెడ్డి  జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ లో జిల్లా ట్రెజరీ శాఖ అధికారులు, సిబ్బంది నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆపద సమయంలో రక్తదానం చేసినవారు మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతారని అన్నారు. ఇలాంటి శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ కోరారు.

**(పీటిసి, రాజన్న సిరిసిల్ల)**

---------------------------



**CS:** Chief Secretary Santhi Kumari convened a high-level meeting with senior officials to discuss the arrangements for the upcoming visit of the President Drapaudi Murmu to the State. The President will be in Hyderabad from December 17 to 21$^{st}$ as part of a scheduled sojourn at Rashtrapati Nilayam. The Chief Secretary emphasised the need for inter-departmental coordination to ensure that the visit is conducted seamlessly and with the utmost efficiency. Departments were directed to make elaborate preparations to handle every aspect of the visit in a satisfactory manner. Santhi Kumari instructed the forest department to deploy snake catchers and complete the task in advance. The police department was tasked with devising a comprehensive security plan, including traffic management and bandobast arrangements. PN 11

**NHRC-CONFERENCE:** Member (Health), NITI Aayog Dr V K Paul has said that Government is working on to bring in a new Mental Health Mission. Addressing a National Conference on "Mental Well-being: Navigating Stress from Classroom to Workplace" organised by National Human Rights Commission in

New Delhi this afternoon, Dr Paul said, discussions underway in this regard with Ministries, NITI Aayog and stakeholders. He said health is a human right and added 81 per cent students have anxiety related to studies and examinations. He said 43 per cent of students experience frequent mood swings due to attachment to mobile phones and social media. NSD 9

**TG- HACKATHON:** All arrangements are in place for the grand finale of the 7th edition of the Smart Innovation Hackathon (SIH) at two institutions in Hyderabad. Software editions of the SIH finale will be held at the IIT-Hyderabad, which is hosting national event for the first time, and Vardhaman College of Engineering, for the third consecutive time. These events are part of the national event, to be held at 51 centres simultaneously across the country tomorrow and the day after. A total 57 teams and over 380 participants will be competing on 10 problem statements in these two events from across the country. MSL 8

**KAZIPET:** The Bharat Rashtra Samithi has called for the establishment of a railway coach factory at Kazipet and to upgrade the Kazipet Junction to a railway division among other development projects in Telangana. A BRS delegation led by Rajya Sabha MP Vaddiraju Ravichandra and former chief whip Dasyam Vinay Bhaskar met with Union Railway Minister Ashwini Vaishnaw and submitted a representation in this regard today. During the meeting, Vinay Bhaskar explained that a coach factory in Kazipet was a 60-year-old aspiration of the people of Warangal region. The delegation urged the Railway Minister to upgrade Kazipet railway junction to division status, increase platforms and allocate a larger budget for development. PN 10

**ASHA-KTR:** BRS working president K Taraka Rama Rao condemned the police brutality against ASHA workers during their protest for job security and better salaries at the office of Director of Health and Family Welfare in Koti yesterday. He found fault with the use of force by men police personnel against ASHA

workers. Rama Rao visited the injured ASHA workers including Raheembi and Santhoshini recovering with severe injuries in the police assault at Osmania General Hospital today. He extended solidarity with their fight and offered all possible support to them as well as fight on their behalf in the Assembly during the ensuing session. Later speaking to mediapersons, Rama Rao reminded that ASHA workers were instrumental during the COVID-19 pandemic and also delivering the healthcare services in remotest corners of the State. He stated that they were only seeking the Congress government to fulfill its promises made during elections. PTC/HYD 12

**BRS-THALLI:** A political storm over installation of the redesigned Telangana Thalli statue intensified as BRS leaders and supporters across the State took to the streets in protest. The protests were sparked by State government's decision to replace statue of earlier design with a new one. Following a call given by party working president KT Rama Rao , the BRS cadre cleansed the statues with milk of the existing Telangana Thalli in different parts of the State. Later they garlanded the Telangana Thalli statues and raised slogans of "Jai Telangana". BRS MLC Kavitha led the protest at party office Telangana Bhavan in Banjara Hills opposing. In her remarks, Kavitha charged Congress with installing a politically motivated statue and added the new statue was representing not spirit of Telangana but that of Congress party. She said the new statue disrespects the statehood struggle and sacrifices of people. Senior BRS leaders including MLAs and MLCs participated in protests and cleansed statues across the State. In several parts of erstwhile Adilabad district led by former minister Jogu Ramanna performed ritual on the premises BRS party office in Adilabad town. In Mancherial and Chennur towns the protest was observed. Similar programmes were held in Kumram Bheem Asifabad and Nirmal districts.PTC/HYD/ADB/NRML/MCL 17

**PREZ – DAY**: President Droupadi Murmu has stressed on the importance to ensure equitable digital environment that protects rights and dignity of all. Addressing Human Rights Day programme organised by National Human Rights Commission in New Delhi today, the President said that cyber crime and climate change are new threats to human rights. She said, digital era is transformative but it has brought issues of cyber bullying, deep fake, privacy concerns and spread of misinformation. President Murmu said, India stands as a shining example before the world by implementing policies for poverty alleviation, hunger eradication and offering equal opportunities to youth. The President commended National Human Rights Commission for playing a proactive role in addressing violations, bringing awareness and reccommending policy changes to uphold the rights of the marginalised. On the occasion, President Murmu released three publications of the National Human Rights Commission. NSD 13

**SIH- COLLEGE**: Expressing happiness to host the event for the 3rd time in a row, College Principal Dr JVR Ravinder said about 30 teams and 200 participants are ready for Hackathon. **(Sound byte- JVR Ravinder Telugu & Urdu)** MSL 3

**SICA:**, Director-General Telangana Prisons and Correctional Services Dr. Soumya Mishra today stressed the importance of adopting new legal frameworks and asked the prison officials to be well-equipped with implementing them effectively. She interacted with participants from seven States including Andhra Pradesh, discussing the best practices adopted in correctional facilities across the country. She was speaking at a training session on "Sensitization of prison officials regarding New Criminal Laws - 2023 on prison-related matters" at State Institute of Correctional Administration (SICA), Hyderabad. The four-day training session organized by State Prisons department, in collaboration with Bureau of Police Research and Development as inaugurated by Soumya Mishra. PN 10

**HEADLINES**

1. Protests held across the State by the BRS cadre on redesign of Telangana Thalli statue by the State Government.
2. President Murmu says India stands as a shining example before the world by implementing policies for poverty alleviation, hunger eradication and offering equal opportunities to youth.
3. Bharat Rashtra Samithi asks Centre for the establishment of a railway coach factory and upgradation of the Kazipet Junction to a railway division among other development projects in Telangana.
4. The grand finale of the 7th edition of the Smart Innovation Hackathon (SIH) at two educational institutions in Hyderabad to be held tomorrow.

**ORDER** - BRS THALLI - PREZ DAY – KAZIPET – CS –

**BREAK** – NHRC CONFERENCE – SICA - TG HACKATHON – SIH COLLEGE – CGP – ASHA KTR – OTHER ITEMS IF ANY....